స్విమ్స్‌లో నర్సింగ్ కోర్సు స్పాట్ అడ్మిషన్లు

తిరుపతి సిటీ : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్‌లో ఎంఎస్‌సి నర్సింగ్ కోర్సులో 28 ఖాళీలు ఉన్నాయని, ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 19న సోమవారం ఉదయం 8.30 గంటలకు స్పాట్ కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీధర్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఫీజుతో హాజరై అకడమిక్ సెక్షన్‌లో సంప్రదించి నేరుగా స్పాట్ అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు స్విమ్స్ వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కోరారు.

'మాండూస్' ప్రాథమిక నష్టం రూ.226 కోట్లు

- వేలాది ఎకరాల్లో నీటమునిగిన పంటలు
- త్వరలోనే మరో తుపాను..?

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, తిరుపతి టౌన్

మాండౌస్ తుపాన్ ప్రభావం ఎడతెరిపి లేని వర్షాల వల్ల మంగళవారం మధ్యాహ్నం వరకూ రూ.226 కోట్లుగా ఉందని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా యంత్రాంగం అండగా ఉంటూ వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు తక్షణ ఆర్థిక సాయం అందిస్తామని వెల్లడించారు. వారం రోజుల్లో ఆయా శాఖల నుంచి నిర్దిష్టంగా నివేదికలు అందనున్నాయని తెలిపారు.

ప్రాథమిక నష్ట అంచనాల వివరాలు :

22 మండలాల్లో 46 గ్రామాలు , 7 పట్టణాలపై తుపాన్ ప్రభావం

పంటల నష్టం : వ్యవసాయ శాఖ 8215 హెక్టార్లు , ఉద్యానపంటలు 545.5 హెక్టార్లు

దెబ్బతిన్న గహాలు : 105

నీటిలో మునిగిన గహాలు : 3500

మరణించిన పశువులు : 7, దూడలు 9, గొర్రెలు/మేకలు 7

తాత్కాలిక పునరావాసం : 1416 మందికి

పనిచేసిన పునరావాస కేంద్రాలు : 12

ఎన్ డి ఆర్ ఎఫ్ బందాలు : 1 టీమ్ 32 మంది

ఎస్.డి.ఆర్.ఎఫ్. బందాలు : 1 టీమ్ 26 మంది

మెడికల్ క్యాంపు లు : 81

దెబ్బతిన్న రహదారులు : ఆర్ అండ్ బి : 142.19 కిమీ , పంచాయితీ రాజ్ రోడ్లు : 147.6 కిమీ

మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ నష్టాలు : రూ.461.12 లక్షలు

విద్యుత్ శాఖ : రూ.19.78 కోట్లు

మాజీ ఎంఎల్ఎ సాయం : తిరుపతి బండారునగర్‌లో కూలిపోయిన రెండు ఇళ్ల స్థలాల వద్దకు మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ చేరుకుని పరిశీలించారు. ఆర్థిక సాయంతో పాటు వారికి కావాల్సిన స్టీలు, సిమెంట్, ఇసుక అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవినాయుడు, ధనంజయనాయుడు పాల్గొన్నారు.

కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో.. : జైభీమ్‌నగర్ బాధితులకు తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేశారు. పది కేజీల బియ్యం, లీటర్ వంట నూనె, కిలో కందిపప్పు అందజేశారు. కమిషనర్ అనుపమ అంజలి, ముద్రనారాయణ, శ్రీదేవి పాల్గొన్నారు.

యర్రావారిపాలెం : మండలంలోని కమలయ్యగారిపల్లి పంచాయతీలో దెబ్బతిన్న టమోటా పంటను, పండ్ల తోటల వల్ల నష్టపోయిన రైతులకు భరోసా ఇవ్వడానికి ఉద్యానవన అధికారి పి.శివకుమారి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా అధికారి సాయికృష్ణ, గ్రామ రెవెన్యూ అదికారి రెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

80శాతం రాయితీతో వరి విత్తనాలు

బిఎన్ కండ్రిగ : తుపాను కారణంగా దెబ్బతిన్న రైతులకు 80శాతం రాయితీతో వరి విత్తనాలు అందిస్తామని అగ్రికల్చర్ అధికారి భారతి తెలిపారు. 14వ తేదీ నుంచి 22 వరకు బాధితులు రైతు భరోసా కేంద్రాల్లో పట్టా పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ వివరాలతో నమోదు చేసుకోవాలని కోరారు.

ఓజిలిలో.. : మండల పరిధిలో దాదాపు 640 ఎకరాలు నీటిపాలయ్యింది. 300 ఎకరాల్లో మిరప, 250 ఎకరాలపైనే వరినాట్లు నీట మునిగాయి. వరినాట్లు వేసిన రైతులు ఎకరాకు 10-15వేలు పెట్టుబడి పెట్టారు. 40 ఎకరాల్లో నర్సరీ పూర్తిగా మునిగిపోయింది. ఉద్యానవన శాఖ అధికారి కె.శరద మంగళవారం కురుగుండ గ్రామంలో పర్యటించారు.

పొలాల్లో నిలిచిన నీటిని తోడిపోస్తున్న మహిళా రైతు

త్వరలోనే మరో తుపాను..?

ఏపీ, తెలంగాణాపై మాండూస్ ఎఫెక్ట్ కొనసాగుతుండగానే మరో తుపాను ముంచుకొస్తుందని వాతావరణ శాఖ పేర్కొనడంతో ఆందోళన కలిగిస్తోంది. బంగాళాఖాతంలో దక్షిణ అండమాన్ ప్రాంతంలో ఈ నెల 13వ తేదీన ఏర్పడనున్న ఉపరితల ఆవర్తన ద్రోణి ఆ తర్వాత క్రమంగా బలపడి అల్పపీడనంగా మారుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఇది ఈ నెల 16వ తేదీ తర్వాత తుపానుగా మారే అవకాశం కూడా ఉందని ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. మరోమారు తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అన్నదాతలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. శ్రీలంకను ఆనుకుని ఉన్న గల్ఫ్ ఆఫ్ మన్నార్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావం కారణంగా ఈ నెల 16వ తేదీ వరకు రాష్ట్రంలోని డెల్టా జిల్లాలలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

అరటితోట

'మాండూస్' తుపాను బాధితులను ఆదుకోవాలి : సిపిఎం

మాండూస్ తుపాను బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. రంగుమారిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్లు నేలకూలాయని, కొన్ని దెబ్బతిన్నాయని, పశువులు, గొర్రెలు మరణించాయని తెలిపారు. మాండూస్ తుపాను తీరం దాటిన స్వల్ప సమయంలోనే మరో వాయుగుండం రాబోతున్నట్లు వాతావరణ శాఖ చెబుతున్న నేపథ్యంలో చెరువులు గండ్లు పడకుండా చూడాలని కోరారు.



దెబ్బతిన్న టమోటా పంట

సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా...

జి.బాలసుబ్రమణ్యం, కందారపు మురళి

ప్రజాశక్తి - తిరుపతి

తిరుపతి జిల్లా సిఐటియు నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జి.బాలసుబ్రమణ్యం, కందారపు మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 11, 12 తేదీల్లో జిల్లా మహాసభలు ఘనంగా జరిగాయని, కార్మికవర్గం ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై చర్చించి 13 తీర్మానాలు చేశామని కందారపు మురళి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కోశాధికారిగా ప్రసాదరావు, ఉపాధ్యక్షులుగా నెల్లూరు యాదగిరి, వి.నాగరాజు, ఎ.పుల్లయ్య, ఎస్.వాణీశ్రీ, జి.వెంకటేష్, రమేష్, జి.నాగ వెంకటేష్, కె.రామకృష్ణ, కార్యదర్శులుగా ఆర్.లక్ష్మి, పద్మలీల, ఎస్.ముకుంద, ఆర్.వెంకటేష్, కె.వేణుగోపాల్, రఘు, ఇఎస్ కుమార్, పి.గురవయ్యలతో కూడిన 19 మందితో ఆఫీసు బేరర్స్, మరో 30 మందితో జిల్లా కమిటీ ఏర్పాటయ్యిందని తెలిపారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు, ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ మహాసభలను పర్యవేక్షించారని తెలిపారు.

ప్రసూతి మరణాలు 'జీరో' లక్ష్యం : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రసూతి మరణాలు జరగకుండా చూడాలని, జూన్ నుంచి నవంబర్ వరకు 20వేల ప్రసవాలు జరిగితే ఐదుగురు మృతిచెందారని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. ప్రసూతి మరణాలు జీరో లక్ష్యమని, ఎక్కడ నిర్లక్ష్యం జరిగిందో విచారించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రసవ సమయంలో తప్పనిసరిగా డెలివరీ ప్రోటోకాల్ పాటించాలన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రసూతి మరణాలపై సంబంధిత కుటుంబ సభ్యులతో, చికిత్స అందించిన డాక్టర్లు, అంగన్‌వాడీ, ఎఎన్ఎం, ఆశాలతో మెటర్నల్ డెత్ సర్వేలన్స్ రెస్పాన్స్ కమిటీ అధ్యక్షులు కె.వెంకటరమణారెడ్డి అధ్యక్షతన ఆడిట్ నిర్వహణ జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ చిన్నపాటి పొరబాటుకు తావు లేకుండా ప్రసవ సమయంలో నియమావళి మేరకు వైద్య పరీక్షలు జరిపి తల్లిబిడ్డ క్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో జరిగే మాతృమరణాలపై సంబంధిత బంధువుల వివరణ పరిగణనలోకి తీసుకుంటామన్నారు. నిర్లక్ష్యం వహించిన వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఒక మరణం జరిగితే ఆశా నుంచి ప్రసవ సమయంలో ఉన్న డాక్టర్ వరకూ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మృతిచెందిన ఐదుగురికి సంబంధించి బంధువుల స్టేట్‌మెంట్‌ను కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షలో కమిటీ కన్వీనర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి, డిసిహెచ్ఎస్ ప్రభావతి, డిఐఒ శాంతకుమారి, డిపిఎంఒ శ్రీనివాసరావు, డిఎంహెచ్ఒలు సుధారాణి, వికాష్, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ పార్థసారథి, నీలిమ పాల్గొన్నారు.

18న చలో విజయవాడను జయప్రదం చేయండి

తిరుపతి సిటీ : దళిత ఆదివాసీ కులాల్లో ఆర్థిక అసమానతలు తొలగడానికి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన సంక్షేమ పథకాలను అమలు చేయకపోగా 27 పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయడం వ్యతిరేక చర్యని, దీన్ని నిరసిస్తూ విజయవాడలో ఈనెల 18న ఆదివారం జరగనున్న సదస్సును జయప్రదం చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా అధ్యక్షులు పి.అంజయ్య విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద చలో విజయవాడ సదస్సు కరపత్రాన్ని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఎస్సీ ఎస్టీ సంక్షేమ అభివృద్ధి పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. విజయవాడ కందుకూరి కల్యాణ మండపంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ప్రముఖ రచయిత గొడుగుచింత గోవిందయ్య మాట్లాడుతూ ఇప్పటికీ వివక్ష కొనసాగుతుందంటే రాజ్యాంగాన్ని చిత్తశుద్ధితో అమలు చేయకపోవడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మునిరామయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చిన్నం కాలయ్య, పరివర్తన సంస్థ అధ్యక్షులు పి.అమరనాథ్, మున్సిపల్ వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు దేవ, ధనంజయులు, పి.నాగులయ్య పాల్గొన్నారు.

క్రిస్టియన్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

క్రిస్టియన్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ ప్రతినిధుల చైర్మన్ డాక్టర్ వై.ప్రవీణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి అంజాద్‌బాషాను మంగళవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే క్రిస్మస్ కార్యక్రమాన్ని గురించి చర్చించారు. క్రైస్తవులకు స్మశానవాటికలు కేటాయించాలని, పాస్టర్లు అందరికీ గౌరవ వేతనం వచ్చేలా చర్యలు తీసుకోవాలని, చర్చిల నిర్మాణం, మరమ్మతులకు సంబంధించిన నిబంధనలను సరళీకృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బిషప్ బాలరాజు, వానాల డేవిడ్‌రాజు, బిషప్ మోజెస్ పాల్గొన్నారు.

టిటిడి ఈవోకు జైలు, జరిమానా

12 గంటలకు శిక్ష... 2కల్లా స్టే..

ప్రజాశక్తి - తిరుమల

టీటీడీ లోని ధర్మప్రచార పరిషత్తులో పనిచేస్తున్న ముగ్గురు కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్ధికరించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయలేదని టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డికి శిక్ష ఖరారు చేయాలని మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు హైకోర్టు తీర్పునిచ్చింది. అయితే ధార్మిక సంస్థలో సాధ్యాసాధ్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉన్నందున .. హైకోర్టు ఉత్తర్వులను అమలు చేస్తే అదే బాటలో వందలాది మంది ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉందనే విషయాన్ని టిటిడి హైకోర్టుకు తెలిపే పనిలో డివిజన్ బెంచ్ కి అప్పిలుకు వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కోర్టు ఉత్తర్వులు అమలు చేయలేదని టిటిడి ఇఓకి శిక్ష విధిస్తూ హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పునిచ్చింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులు 27వ తేదీలోపు అమలు పరచకపోతే శిక్షా ఉత్తర్వులు అమలు చేయాలని ఆదేశాలచ్చింది. మరో వైపు ఉద్యోగుల క్రమబద్ధికరణ పై గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పై మధ్యాహ్నం 2 గంటల సమయంలో డివిజన్ బెంచ్ స్టే మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. కాగా టిటిడి ఇఓ పై సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పై టిటిడి బుధవారం అప్పీలుకు వెళ్ళనున్నట్లు సమాచారం.

తిరుమలలో దుకాణదారులకు టిటిడి నోటీసులు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమలలో దుకాణాలు, హాకరు లైసెన్సులు ద్వారా వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారంతా ఇకపై టీటీడీ నిర్ణయించిన మేరకు హద్దుల్లోనే వ్యాపారాలు నిర్వహించుకోవాలని హద్దు మీరిన వారిని, నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన వారి లైసెన్సులను రద్దు చేస్తామని టీటీడీ నోటీసులు జారీ చేసింది. యాత్రికుల రాకపోకలకు ఇబ్బంది కలిగించేలా రోడ్లను దారులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న తిరుమలలో దుకాణదారులపై వరుసగా యాత్రికుల నుండి ఫిర్యాదులు అందాయని నోటీసులో టీటీడీ పేర్కొంది. వ్యాపారులు తమకు కేటాయించిన స్థలంలోనే, లైసెన్సులో ఉన్న వ్యాపారం మాత్రమే నిర్వహించుకోవాలని టీటీడీ రెవెన్యూ, పంచాయతి అధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని నోటీసులో పేర్కొన్నారు. టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహిస్తే స్వాధీనం చేసుకున్న వస్తువులు, సరుకులు తిరిగి ఇచ్చేది లేదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించిన వారి లైసెన్సులను, టీటీడీ రెవెన్యూ తుది నిర్ణయంతో దుకాణాలు, లైసెన్సులు రద్దు చేస్తామని పేర్కొన్నారు.

20 లక్షలతో సిసి రోడ్లకు భూమిపూజ

పజాశక్తి-తిరుపతి(మంగళం)

మంగళం పరిధిలోని పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు పేరొందేలా ఉండాలని తిరుపతి రూరల్ మండల ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సూచించారు. మంగళవారం మంగళం పరిధిలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద తిరుమల నగర్, మంగళం గ్రామపంచాయతీలకు చెత్త సేకరణ నిమిత్తం నూతనంగా మండల నిధులు 9.40 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన రెండు చెత్త సేకరణ వాహనాలను మంగళం డివిజన్ వైసీపీ అధ్యక్షులు ప్రళయ కావేరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆయా పంచాయతీలకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా కార్యాచరణతో ముందుకెళుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు మరింత చేరువ అయ్యేలా ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలను, పనులను చెయ్యాలని అన్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు మండల నిధుల నుండి 20 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలనగర్ వైసిపి ఇంచార్జి గుండ్రాజు శివశంకర్ రాజు, రణధరపురం గ్రామపంచాయతీ వైసిపి ఇంచార్జి పీఎం.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

'శ్రీనివాస సేతు' త్వరితగతిన పూర్తి చేయాలి : టిటిడి ఈవో

ప్రజాశక్తి - తిరుపతి సిటి

శ్రీనివాస సేతు పనులు త్వరగా పూర్తి చేయాలని టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి ఆదేశించారు. టిటిడి పరిపాలన భవనంలో మంగళవారం తిరుపతి మున్సిపల్ కమిషనర్ అనుపమ అంజలితో కలిసి ఈవో సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే 85శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలినవి జనవరి చివరికి పూర్తి చేయాలని ఆదేశించారు. మూడో దశలో నిర్మాణంలో ఉన్న దాదాపు 60 మీటర్ల స్టీల్‌గర్డర్‌లను జనవరికల్లా ఏర్పాటు చేయాలన్నారు. డెక్స్‌ల్యాబ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రామానుజ సర్కిల్‌వైపు, సుబ్బలక్ష్మి విగ్రహం వైపు, రేణిగుంట, తిరుచానూరు వైపు జరుగుతున్న పనులను సమీక్షించారు. అవసరం అనుకుంటే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సంస్థ మేనేజర్ రంగస్వామిని ఆదేశించారు. ఈ సమావేశంలో జెఇఒలు సదా భార్గవి, వీరబ్రహ్మం, ఎఫ్ఎ అండ్ సిఎఒ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, మున్సిపల్ ఎస్ఇ మోహన్, తిరుపతిస్మార్ట్‌సిటీ కార్పొరేషన్ జిఎం చంద్రమౌళి పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో టిటిడి ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు

తిరుమల : డిసెంబర్ 16-31వ తేదీల్లో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్ల ఆన్‌లైన్ కోటాను మంగళవారం ఉదయం 9 గంటలకు టీటీడీ వెబ్‌సైట్‌లో విడుదల చేసింది. విడుదల చేసిన 14 నిమిషాల్లో 3లక్షల 75 వేల టికెట్లను బుక్ చేసుకున్నారు.

త్వరలో గొల్లవానిగుంట రోడ్డు పూర్తి : కమిషనర్

తిరుపతి టౌన్ : త్వరలోనే గొల్లవానిగుంట మాస్టర్‌ప్లాన్ రోడ్డు ప్రజలకు అందుబాటులోకి వస్తుందని కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. మంగళవారం కార్పొరేటర్ ఉమాఅజయ్‌తో కలిసి పరిశీలించారు. స్థలాలు ఇచ్చిన అందరికీ టిడిఆర్ బాండ్లను ఇచ్చామన్నారు. లీగల్ సమస్యలు ఉన్నచోట ఆయా స్థలాలను మార్క్ చేసి మిగిలిన స్థలాల్లో రహదారి నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ వెంకటరామి రెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ దేవి కుమారి, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు బాలసుబ్రహ్మణ్యం, షణ్ముగం, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు

నేడు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి రాక

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాద రావు ఈనెల 14 నుండి మూడురోజులు పాటు జిల్లాలో పర్యటించనున్నారని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు . ఈ నెల 14 న సాయంత్రం హైదరాబాద్ నుండి బయలుదేరి 5.10 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుమల చేరుకొని బస చేస్తారు. ఈ నెల 16 న ఉదయం 7 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని విశాఖపట్నం బయలు దేరి వెళ్లనున్నారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలియ జేశారు.

అధునాతన డీప్'సి' బోట్లు ఇవ్వాలి

తిరుపతి టౌన్ : లోతైన ప్రాంతాల్లో వేటాడేందుకు వీలుగా మత్స్యకారులకు అధునాతన డీప్ 'సీ' బోట్లు ఇవ్వాలని, సరిహద్దు వివాదాల నుంచి వారిని కాపాడాలని తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి పేర్కొన్నారు. మత్స్యకారుల సమస్యలపై అత్యున్నత చట్టసభలో ఎంపి గళమెత్తారు. సముద్రాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న మత్స్యకారుల బతుకుల్లో వెలుగులు నింపాలన్నారు. చేపల వేట సమయంలో భారత్, శ్రీలంక మధ్య సముద్రంలో తరచూ వివాదాఉల చోటు చేసుకుంటున్నాయని సభ దృష్టికి తీసుకెళ్లారు. 'డీప్ సీ ఫిషింగ్ పథకం' సాధించిన పురోగతి వివరాలు వెల్లడించాలని కోరారు. కేంద్ర మత్స్యశాఖ వివరణనిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో 12 బోట్ల కొనుగోలుకు రూ.9.6 కోట్ల ప్రాజెక్టు అంచనా కాగా రూ.2.33 కోట్లు విడుదల చేశామన్నారు.

ఎస్వీసీఈలో మ్యాథమెటిక్స్ పై వర్క్ షాప్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి-కరకంబాడీ మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో బేసిక్ న్యూమరికల్ సిములేషన్ ఆఫ్ థెర్మో ఫ్లూయిడ్ ప్రాబ్లమ్స్ యూసింగ్ ఫీనైట్ ఎలిమెంట్ మెథడ్ అనే అంశంపై ఒక్కరోజు వర్క్ షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బాంగ్లాదేశ్ యూనివర్సిటీ డాకా ప్రొఫెసర్ సుమోన్ సహా, ఎస్వీ యూనివర్సిటీ తిరుపతి రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్వీకే వర్మ వర్క్ షాప్ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి వర్క్ షాప్ ల వలన విద్యార్థుల లక్ష్యాలను చేరుకోవడంలో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మ్యాథ్స్ డిపార్ట్మెంట్ విభాగఅధిపతి డాక్టర్ కె. వెంకటేశ్వర రాజు పాల్గొన్నారు.

'ఆ మూడు పార్టీలూ బిజెపినే..!'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం అధికారం దక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్న ప్రతిపక్షాలు, అధికార పక్షాన్ని బలపరిస్తే పరోక్షంగా బిజెపిని బలపరిచినట్టేనని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. రాకేష్ రెడ్డి అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయపూర్ డిక్లరేషన్ ద్వారా 50శాతం 50 ఏళ్ల లోపు ఉన్న వారికి పార్టీ కీలక బాధ్యతలను అప్పచెబుతూ నిర్ణయించిందని, దీని ద్వారా ఇటీవల విజయవాడలో జరిగిన ఏపీసిసి రాష్ట్ర కార్యవర్గంలో యువకులకు అధిక ప్రాధాన్యత నిచ్చి పార్టీ పదవులను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు రాంభూపాల్ రెడ్డి, చిట్టిబాబు, ప్రభాకర్ తదితరులు సన్మానించారు.

విద్యార్థులు ఒత్తిడికి గురి కావద్దు: రామకృష్ణ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురి కావద్దని భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ సూచించారు. స్థానిక బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ విద్యాసంస్థల అధినేత రామకృష్ణ, అడ్వైజర్ మైఖేల్ రాజు పరీక్షలలో ప్రస్తుతం వచ్చిన మార్పులకు అనుగుణంగా పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, అత్యుత్తమ మార్కులు సాధించడానికి కావలసిన మెలకువలను సూచించారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ఒక ప్రణాళిక ప్రకారం ఎలా చదవాలో తెలియజేశారు.

బాధిత కుటుంబానికి బీమా

ప్రజాశక్తి-పిచ్చాటూరు

కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడానికే ప్రభుత్వం వైఎస్ఆర్ బీమా పథకాన్ని అమలు చేస్తోందని సర్పంచ్ కేజీ రోస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం టీచర్స్ కాలనీకి చెందిన ధనలక్ష్మి భర్త చనిపోవడంతో ఆమెకు రూ.10 వేలు వైఎస్సార్ బీమా నగదును సర్పంచ్ రోస్‌రెడ్డి అందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మురుగేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీలోని వీధుల్లో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ

మండలంలోని పల్లమాల పంచాయతీలో మంగళవారం ఉదయం పంచాయతీ కార్మికులు సర్పంచ్ జేవీ రమణమ్మ, తిరుపతి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వీధులను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించారు. కురిసిన వర్షాలకు వీధులు అధ్వానంగా ఉండటంతో వెంటనే పారిశుధ్య పనులు చేపట్టారు. అలాగే వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రణాళికల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-నాయుడుపేట స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ అభివద్ధి ప్రణాళికల తయారీపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ధనలక్ష్మి మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో అనేక అభివద్ధి కార్యక్రమాలు జరిగాయని.. చేయబోయే అభివద్ధి కార్యక్రమాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను అనుసరించి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. పావలా వడ్డీలకు బ్యాంకుల ద్వారా మహిళలకు ఇచ్చే రుణాలు, అంగన్వాడీ కేంద్రాలలో తల్లులకు, శిశువులకు ఇచ్చే పౌష్టికాహారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయుడుపేట ఎంపీడీవో శివప్రసాద్, డీఎల్పీవో, ఏపీవో, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సిమెంట్ దుకాణంలోకి పాము

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ మున్సిపాలిటీ పరిధిలోని వినాయకపురం రోడ్డు వద్ద సాయి చందన ట్రేడర్స్ సిమెంట్ దుకాణంలోకి మంగళవారం నాగుపాము వెళ్లి హల్‌చల్ చేసింది. యజమాని వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న స్నేక్ స్నాచర్ శ్రీకాంత్ చేరుకుని పామును సురక్షితంగా పట్టుకుని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు.

ఇంటింటికీ వైద్యసేవలు

ప్రజాశక్తి-దొరవారిసత్రం మండలంలోని వేణుబాకం గ్రామంలో మంగళవారం వైద్యులు ఫ్యామిలీ ఫిజీషియన్‌లో భాగంగా ఇంటింటికీ వైద్య సేవలు అందించారు. మధుమేహం, రక్తపోటు వ్యాధిగ్రస్తులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. గర్భిణులకు ఐరన్ మాత్రలు అందించారు. అత్యధికంగా యాంటీబయాటిక్స్, పెయిన్ కిల్లర్స్ మందులు వాడితే కలిగే చెడు పరిణామాలపై అవగాహన కల్పించారు. హెల్త్ విజిటర్ మైథిలీ, ఎంఎల్‌హెచ్‌పీ పావని, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఆశాకార్యకర్తలు ప్రబలకుమారి, సుగుణమ్మ పాల్గొన్నారు.

తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో సౌకర్యాలు

ప్రజాశక్తి-ఓజిలి తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా నీటి సరఫరా శాఖ ఎస్ఈ కె.విజయకుమార్ మంగళవారం మండలంలోని గ్రద్దగుంట, కొత్తపేట, నెమళ్లపూడి పంచాయతీలలో పర్యటించారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో నీటి సరఫరాశాఖ ఆధ్వర్యంలో 48 పథకాలతో స్వర్ణముఖి నది నుంచి గ్రామాలకు మంచినీటి సరఫరా అందిస్తున్నామన్నారు. మాండూస్ తుపాన్ ప్రభావంతో స్వర్ణముఖి నదికి నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో సుమారు రూ.53 లక్షల వరకు నష్టం వాటిల్లిందని అంచనా వేశారు.

సాయం కోసం...నిరీక్షణ..!

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తూర్పు మండలాల్లో మాండోస్ తుపాన్ భీభత్సం సృష్టించింది. మాండోస్ ధాటికి తూర్పు మండలాల్లో వేల ఎకరాల్లో వరి, వేరుశెనగ ఇతరత్రా పంటలు నీట మునిగాయి. వందలాది ఇళ్లు దెబ్బతిన్నాయి. పలు చోట్ల మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. లోతట్టు ప్రాంతాల్లోకి నీళ్లు చేరడంతో పలు గ్రామాల ప్రజలు వరద నీటితోనే సహవాసం చేయాల్సిన పరిస్థితి. అధికారులు అక్కడక్కడా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినా అవి మొక్కుబడిగా ఉన్నాయన్న విమర్శలు వస్తున్నాయి. అయితే మాండోస్ తుపాన్ వరద బాధితులకు తక్షణ సాయమందించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కనపడుతోంది. ఇప్పటివరకు పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారికి తక్షణ సాయంగా బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేయకపోవడం గమనార్హం. అదేవిధంగా వారికిచ్చే ఆర్థిక సాయం కూడా అందని పరిస్థితి. అదేవిధంగా పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు సైతం సాయమందించడంలో ప్రభుత్వం విఫలమైంది.

- **నీళ్లపాలైన పంటలు**

తూర్పు మండలాల్లో దాదాపు వరినాట్లు పూర్తి కావచ్చాయి. చాలా చోట్ల వరిపైర్లు ప్రాథమిక దశలో ఉన్నాయి. అక్కడక్కడా వేరుశెనగ, మినుము పంటను కూడా రైతులు వేశారు. ఈ నేపథ్యంలో మాండోస్ తుపాన్ ధాటికి పంటలన్నీ పూర్తిగా నీట మునిగాయి. శ్రీకాళహస్తి మండలంలో 1205 హెక్టార్లలో వరిపంట

మృత్యువాత పడ్డ దూడ



నీట మునిగిన పంటను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

నీటమునిగింది. 85 హెక్టార్లలో మినుము నీళ్లపాలైంది. అదేవిధంగా తొట్టంబేడు మండలంలో 1500 హెక్టార్లలో వరిపంట, 50 హెక్టార్లలో వేరుశెనగ, మినుము పంటలు నీటమునిగాయి. అదేవిధంగా ఏర్పేడులో 1100 హెక్టార్లలో వరి, వేరుశెనగ పంటలు నీటిమునిగినట్లు అధికారులు చెబుతున్నారు. రేణిగుంట మండలంలో మాత్రం పాక్షికంగా వరదనష్టం వాటిల్లినట్లు అధికారులు చెప్పారు. అయితే తొట్టంబేడు మండలంలోని తాటిపర్తి పంచాయతీ కల్లిపూడి గ్రామంలో మాండోస్ కారణంగా 20 ఎకరాల్లో విత్తిన వేరుశెనగ పంట దెబ్బతింది. సుమారు రూ.9 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు వాపోయారు. అయితే ఇప్పటి వరకు వ్యవసాధికారులు వచ్చి పంట నష్టాన్ని అంచనా వేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సాయమందించాలని కోరుతున్నారు.

- **దెబ్బతిన్న ఇళ్లు, రహదారులు**

శ్రీకాళహస్తి మండలం గంగలపూడిలో ఏడు ఇళ్లు దెబ్బతిన్నాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని తుపాన్ సెంటర్, చెంచులక్ష్మి కాలనీల్లో కూడా గృహాలు దెబ్బతిన్నాయి. ఏర్పేడు మండలం చింతలపాళెం ఎస్టీ కాలనీలో మూడు, తొట్టంబేడు మండలంలోని బోనుపల్లిలో పది గృహాలు దెబ్బతిన్నాయి. శ్రీకాళహస్తి-కాళంగి మార్గంలోని చిట్టత్తూరు కాజ్‌వే మధ్య భాగం దెబ్బతింది. అదేమార్గంలోని కంచనపల్లి వద్ద బీటీ రోడ్డు భారీగా కోతకు గురైంది. ఇక వాగులు, వంకలు, ఏరులు పొంగి ముంపు నీరు పంట పొలాపైకి రావడంతో సాగు భూముల్లో ఇసుక మేటలు ఏర్పడ్డాయని పెద్దకనపర్తి, చిన్నకనపర్తి రైతులు వాపోయారు. కాళంగి నది పరీవాహక ప్రాంతంలో సుమారు 100 ఎకరాల మాగాణి కోతకు గురైనట్లు బాధితరైతులు తెలిపారు.

రూ.2 లక్షలు నష్టం: వెంకటయ్య, రైతు, కల్లిపూడి

పది రోజుల కిందట నాలుగెకరాల్లో వేరుశెనగ విత్తనం వేశా. మొలకెత్తే సమయంలో భారీ వర్షం పడింది. దీంతో విత్తనం పూర్తిగా నీట మునగడంతో ఇక మొలకెత్తే పరిస్థితి లేదు. ఇప్పటి వరకు ఎకరాకు రూ.60 వేలు దాకా పెట్టుబడి అయ్యింది. పంట పూర్తిగా నీళ్లపాలు కావడంతో ఏం చేయాలో దిక్కుతోచడం లేదు. వ్యయసాధికారులు గానీ, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదు.

ప్రభుత్వం ఆదుకోవాలి: మునెమ్మ, మహిళా రైతు కల్లిపూడి

మా ఊర్లో పదిమంది రైతులు సుమారు 20 ఎకరాల్లో వేరుశెనగ విత్తాం. డిసెంబర్ మంచి అదునని నేను కూడా ఎకరా పొలంలో రూ.60 వేలు పెట్టుబడి పెట్టి వేరుశెనగ విత్తా. తీరా మొలకలొచ్చే సమయంలో శ్రమంతా నీళ్లపాలైంది. ప్రభుత్వమే మా రైతులను ఆదుకోవాలి.

నష్ట అంచనా పంపాం: జరీనా, తహశీల్దారు, శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి ప్రాంతంలో జరిగిన పంట, ఆస్తి, పశుసంపద నష్టంపై ఆయా శాఖల అధికారులతో మాట్లాడి అంచనాకు వచ్చాం. ఆ నివేదికను ప్రభుత్వానికి నివేదించాం. త్వరలోనే బాధితులకు సాయం అందుతుంది. పునరావాసకేంద్రాలను ఇప్పటికీ కొనసాగిస్తున్నాం.

వర్షాలొస్తే జలదిగ్బంధమే..!

- కల్వర్టులు, కాజ్‌వేల ఎత్తే కారణం
- పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

ప్రజాశక్తి-తొట్టంబేడు

వర్షాలొస్తే వారికి కష్టాలొచ్చినట్లే..! పొంగే కాజ్‌వేలు, కల్వర్టులపై వారు అడ్వెంచర్ ఫీట్లు చేయాల్సిందే. లేకుంటే జలదిగ్బంధంలో చిక్కుకోవాల్సిందే. ఇదీ మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు పరిస్థితి. వాగులు, కాజ్‌వేలు దాటే క్రమంలో అదృష్టం కొద్దీ బయట పడేవారు కొందరైతే...నీటి ఉధృతిలో కొట్టుకుపోయేవారు మరి కొందరు. వర్షాలు పడ్డ ప్రతిసారీ వారికి ఈ పరిస్థితులు షరా మామూలే. కానీ వారి కష్టాలు, బాధలు ఏ నాయకులకు గానీ, ప్రజాప్రతినిధులకు కానీ, అధికారయంత్రాంగానికి గానీ పట్టవు.

శ్రీకాళహస్తి-పిచ్చాటూరు, శ్రీకాళహస్తి-కాళంగి, శ్రీకాళహస్తి-కాసరం, శ్రీకాళహస్తి-వెంకటగిరి మార్గాలలోని పలు చోట్ల కాలువలపై కల్వర్టులు, కాజ్‌వేలు తక్కువ ఎత్తులో నిర్మించడంతో వర్షాలు పడ్డ ప్రతిసారీ ఉప్పొంగి ప్రవహిస్తాయి. వాగులు పొంగినంతకాలం వారికి శ్రీకాళహస్తి పట్టణంతో సంబంధాలు తెగిపోతాయి. వైద్యం, విద్య, నిత్యావసరాలకు అగచాట్లు పడాల్సిందే.

- ప్రమాదాల కేంద్రంగా చిట్టత్తూరు కాజ్‌వే

మండలంలోని శ్రీకాళహస్తి-కాళంగి మార్గంలో ఉన్న చిట్టత్తూరు కాజ్‌వే ప్రమాదాలకు కేంద్రంగా ఉంది. వాగుపై కాజ్‌వే తక్కువ ఎత్తులో

చిట్టత్తూరు కాజ్‌వే వద్ద వరద ఉధృతి

ఉండటంతో భారీ వర్షాలకు ఉప్పెనలా పొంగి ప్రవహిస్తుంది. వాహనాలు వాగు దాటాలంటే సాహసం చేయాల్సిందే. ఆర్టీసీ యాజమాన్యం బస్సు సర్వీసులను రద్దు చేస్తుంది. గతంలో వాగు దాటే సాహసం చేసి ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. కురుస్తున్న వర్షాలకు పొంగిన వాగును దాటేందుకు యత్నించి ఆరుగురు యువకులు ద్విచక్రవాహనాలతో సహా కొట్టుకుపోయారు. అయితే ద్విచక్రవాహనాలను వదిలి ఎలాగోలా ప్రాణాలు దక్కించుకున్నారు. ఈ వాగు పొంగితే తొట్టంబేడు, కేవీబీపురం మండలంలోని సుమారు 20 గ్రామాలకు రాకపోకలు స్తంభించి పోతాయి. అదేవిధంగా మండలంలోని కారాకొల్లు, చియ్యవరం, చోడవరం వద్ద కాజ్‌వేలు ఉప్పొంగి ప్రవహిస్తుండంటో అక్కడా అదే పరిస్థితి నెలకొంటోంది. ఫలితంగా ఆర్టీసీ యాజమాన్యం బస్సు సర్వీసులను రద్దు చేసింది. దీంతో విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇతర మార్గాలను అన్వేషించి కొందరు, వ్యయప్రయాసలకోర్చి మరికొందరు శ్రీకాళహస్తి పట్టణాలకు చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాలు పడ్డ ప్రతి ఏటా ఇవే పరిస్థితులు పునరావృతమవుతున్నా ప్రభుత్వ యంత్రాంగంలో చలనం రావడం లేదు. కాజ్‌వేల వద్ద ప్రయాణం ప్రమాదకరంగా మారుతున్నా వాటి ఎత్తు పెంచడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక రావాలంటే ఎంత మంది ప్రాణాలు కోల్పోవాలో మరి. ఇకనైనా యంత్రాంగం మేల్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- **కాజ్‌వేల ఎత్తు పెంచాలి: శివ, కారాకొల్లు.**

వర్షాలు పడ్డ ప్రతి సారీ వాగులు పొంగుతున్నాయి. ఫలితంగా వాగులు దాటి పట్టణానికి చేరుకోవాలంటే నరకం కనిపిస్తోంది. అత్యవసర వైద్యం కోసం వాగుదాటాలంటే సాహసించాల్సిందే. వాగుదాటలేక పెళ్లి ఆగిన సంఘటన కూడా చోటు చేసుకుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాజ్‌వే ఎత్తు పెంచాలి.

వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగులకందని జీతాలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్/ రేణిగుంట

వైసీపీ పాలనలో ఉద్యోగులు జీతాల కోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొందని.. ఏ గ్రామానికెళ్లినా రోడ్లు అధ్వానంగా ఉన్నాయని..'ఇదేం ఖర్మ..మన రాష్ట్రానికి' అని అంటూ ప్రజలు ఆవేదన చెందుతున్నారని నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ అన్నారు. మంగళవారం నింద్ర మండలం కచ్చరవేడు, మేళంబాకం పంచాయతీలలో 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఉద్యోగులకు జీతాలు, పంటలకు గిట్టుబాటు ధరలు, కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వలేని పరిస్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఎమెర్జెన్సీ వాతావరణం ఉందని.. విపరీతమైన అప్పులు చేసి నెట్టుకొచ్చిన వైసీపీ ప్రభుత్వానికి అప్పులు పుట్టే పరిస్థితి కనబడటం లేదన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అవుతోందని ఆందోళన

వ్యక్తం చేశారు. గ్రామాల్లో రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు దశరథ వాసు, శేఖర్, రమేష్, వెంకటపతిరాజు, షణ్ముగం, శ్రీరాములురెడ్డి, సుబ్బారావు, నవీన్, దొరస్వామినాయుడు, ఎ.జె.రవికుమార్, వడివేలురెడ్డి, సంపూర్ణమ్మ, బాబు, కోటి, జగన్, వెంకటేసులునాయుడు, సురేష్, పార్లమెంటరీ బీసీసెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి, జీవరత్నంనాయుడు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనల మేరకు మంగళవారం రేణిగుంట పట్టణంలోని పత్తినికులంలో టీడీపీ నాయకులు 'ఇదేమి ఖర్మ.. ఈ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబునాయుడు హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు రాయితీపై వాహనాలు అందించే వారని..ప్రస్తుతం ఎస్సీలకు ఎలాంటి లబ్ధి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్‌బాషా, కన్నన్ రెడ్డి, రవిచిన్నారెడ్డి, జగదీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలకు అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం: మున్సిపల్ కమిషనర్

ప్రజాశక్తి-గూడూరు

టిడ్కో గహాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మున్సిపల్ కమిషనర్ తోట సాయినాథ్ అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ గూడూరు పట్టణంలోని టిడ్కో లబ్ధిదారులందరూ తమకు కేటాయించిన గహాలలో త్వరగా నివాసాలు ఏర్పరుచుకోవాలన్నారు. వారికి కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అందరికీ ఇల్లు' పథకంలో భాగంగా టిడ్కో ఇళ్లను నిర్మాణం చేయడం జరిగిందని..గహాలలో అక్కడక్కడా నివాసాలు ఉండటంతో నీటి పంపిణీ చేసే సమయంలో పైపులు పగిలిపోతున్నాయని.. దీంతో నివాసం ఉన్నవాళ్లకి నీటిని పుష్కలంగా అందజేయలేకపోతున్నామన్నారు. ఇంటి రిజిస్ట్రేషన్ పూర్తయిన వాళ్లు త్వరగా ఇళ్లల్లో చేరాలని, నిజమైన ఇల్లు లేని లబ్ధిదారులు ఇంకా ఉన్నారని.. కేటాయించిన ఇళ్లలో నివాసం ఉంటే మిగిలిన ఇళ్లను నిజమైన లబ్ధిదారులకు ఇచ్చేందుకు అవకాశం ఉందన్నారు. ఏపుగా పెరుగుతున్న చెట్లను సైతం తొలగిస్తూ పారిశుధ్య పనులు చేయిస్తున్నామని..రోజుకి దాదాపు 30 మందికి పైగా అక్కడ కూలీలను ఏర్పాటు చేసి పనులు చేయిస్తున్నామని తెలిపారు. టిట్కో గహాల లబ్ధిదారులు సమస్య ఉంటే తనకు తెలపాలని.. వెంటనే పరిష్కరిస్తామన్నారు. రూ.50 మాత్రమే కరెంటు బిల్లు కట్టేలా, రూ.200 లకే మీటర్ ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. లబ్ధిదారులందరూ డిసెంబర్ 21వ తేదీలోపు టిడ్కో నివాసాలలో చేరాలని కోరారు.

అధికారుల సూచనలతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్

వ్యవసాయాధికారుల సూచనల పాటించాలని.. వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు నూతన పద్ధతులను పాటించాలని తిరుపతి జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ భాస్కరయ్య సూచించారు. మంగళవారం మేళచ్చూరు గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పైరు నాటే ముందు దుక్కిలో కాంప్లెక్స్ ఎరువులు వాడాలని.. అలాగే పంట పిలక దశలో ఉన్నప్పుడు ఎకరాకు 35 నుంచి 45 కిలోల యూరియా వేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా యూరియా ఎక్కువైతే చీడలు అధికమవుతాయన్నారు. అనంతరం మామిడి, వరి పంట పొలాలను సందర్శించి రైతులకు తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల వ్యవసాయాధికారి సుధాకర్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు రామకష్ణ, ప్రకతి వ్యవసాయ సిబ్బంది శ్రీలత, సుబ్బరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మహిళలను గౌరవించాలి

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ

ప్రతిఒక్కరూ మహిళలను గౌరవించాలని.. ఆడపిల్లలపై అత్యాచారాలు, లైగింక వేధింపుల నుంచి కాపాడుకోవాలని ఏపీఎం ఇందిర అన్నారు. మంగళవారం ఉదయం మండల సమైక్య కార్యాలయంలో లింగ వివక్షతకు ఇక ముగింపు అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. వెలుగు కార్యాలయం నుంచి బస్టాండు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఆడపిల్లలు ప్రపంచంలోనే అతి విలువైన స్థానంలో ఉన్నారని..ఆడవారు లేనిదే అసలు సష్టే లేదని.. ఆడవారిపై లైంగిక వేధింపులు మానుకోవాలని.. గౌరవం ఇచ్చి వారిని ముందుండి నడిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో అన్ని పంచాయతీల నుంచి ఈవో లీడర్లు, సీసీలు, ఎంఎస్ లీడర్లు పాల్గొన్నారు.

శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

గూడూరు రూరల్: గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2023 జనవరి 22వ తేదీన నిర్వహించనున్న శతాబ్ధి ఉత్సవాలను పూర్వ విద్యార్థులందరూ హాజరై జయప్రదం చేయాలని ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎండీ. రవూఫ్ అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కూల్ స్థాపించి వందేళ్లు పూర్తికావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ స్కూల్ ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిందన్నారు. వందేళ్ల ఉత్సవాలను విజయవంతం చేయడానికి విద్యార్థులు తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పూర్వ విద్యార్థులు మునిగిరీష్, నాశిన భాస్కర్ గౌడ్, దేవానంద్, మురళీ, రఫీ, జమాల్, శ్రీనివాసులు, షేక్.జమాలుల్లా, జైలాబ్‌లతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి -సత్యవేడు

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సత్యవేడు ఎస్సై పురుషోత్తంరెడ్డి సూచించారు. మంగళవారం ఆయన పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, ఫేస్‌బుక్ మార్ఫింగ్, అపరిచిత వ్యక్తులు వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను అడగడం వంటి వాటిపై మోసాలకు గురికాకుండా ప్రజలను చైతన్యవంతులు చేయాల్సిన బాధ్యత మహిళా పోలీసులపై ఉందన్నారు. లోను యాప్స్ వేధింపులకు సంబంధించి సమాచారాన్ని సేకరించి పోలీస్ స్టేషన్‌కు అందించాలని తెలిపారు. అలాగే పాఠశాలను సందర్శించి చదువుకుంటున్న పిల్లలకు క్రమశిక్షణ, విలువలను పెంపొందించడం, అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్ట పరిధిలో చర్యలు వంటి విషయాలపై వివరించాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలపై గౌరవంతో నడుచుకునేలా చూడటం వంటి వాటిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా పోలీసులు సునీత, ధనలక్ష్మి, కె.ప్రత్యూష, చంద్రకళ, దుర్గాభవాని, జ్యోత్స్న , సుకన్య, ప్రత్యూష పాల్గొన్నారు.

జగనన్న లేఅవుట్ పరిశీలన

ప్రజాశక్తి-తొట్టంబేడు: శివనాదపాలెం పంచాయతీలోని జగనన్న లేఅవుట్‌ను మంగళవారం తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 600 మందికి ఇక్కడి లేఅవుట్‌లో ఇంటి పట్టాలు మంజూరు చేయొచ్చని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు సుబ్రహ్మణ్యం, డిప్యూటీ తహసీల్దారు సుధీర్‌రెడ్డి, మండల సర్వేయర్ మోహన్‌కష్ణ, సచివాలయం సర్వేయర్ రాఘవ, వీఆర్వో గోపి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటీ కలెక్టర్‌గా చంద్రశేఖర్‌నాయుడుకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి -బి .యన్. కండ్రిగ తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో ప్రస్తుతం తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ నాయుడును ఉద్యోగోన్నతి వరించింది. రాష్ట్రంలో మొత్తం 66 మందికి ఉద్యోగోన్నతి లభించగా తిరుపతి జిల్లా నుంచి ఒకే ఒక్కరిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బి యన్ కండ్రిగ మండలంలోని రెవెన్యూ సమస్యలు ను త్వరితగతమే పరిష్కరించి,పేదలకు ఎన్నో విశేష సేవలను అందించిన తహశీల్దార్ చంద్రశేఖర్ నాయుడు కు పదోన్నతి రావడంతో మండలంలోని ప్రజలు, మండల అధికారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. మరెన్నో ఉద్యోగోన్నతులు పొందాలని ప్రజల ఎకోరుతున్నారు.

Notice

IN THE COURT OF THE HON'BLE II ADDL.DIST.JUDGE::GUNTUR

I.A No:540/2020, I.A No:541/2020, I.A No:542/2020 & I.A No:543/2020 in A.S.No: 107/2019

Between:
Katakamsetti Bapamma(Died)& Others ......Petitioners/ Appellants
AND
Katakamsetti Swarajyam and Others ....Respondents

To,
R-4: Katakamsetti Padmasri(Divorced), W/o.Ramu@Rama Mohana Rao,
R-5: Katakamsetti @M.Poornima, W/o.M.Siva Kumar,
R-6: Katakamsetti Srinivasa Rao, S/o.Ramu,
All are R/o.Door No:3-9-3, Chennaikutta, Mangalam, Besides Telugu Ganga Pumping Scheme, Karekampadu Main Road, Chettipalli Panchayat, Tirupathi, Chittoor Dist.

పై నెంబరు అప్పీలు దావాలోని I.A No:540/2020, I.A No:541/2020, I.A No:542/2020, I.A No:543/2020, పిటీషనులలో రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 22-12-2022న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:22-12-2022

జూపూడి రంగ రాజు,
జూపూడి యజ్ఞదత్,
పిటీషనర్లు/అప్పీలెంట్స్ తరపు అడ్వకేట్స్,
రైలుపేట, గుంటూరు.

మహారాజశ్రీ పీలేరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO. 73 OF 2018

డి.రామనానారాయణరెడ్డి. ...వాది
Vs
సి.చంద్రశేఖర్ రెడ్డి. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమను

సి.చంద్రశేఖర్‌రెడ్డి, S/o. సి.గంగిరెడ్డి, డోర్‌నెం.19-3-24/13సి, కాశికా సిద్ధయ్య, కాలని, తిరుపతి టౌన్, సెల్: 9030826428.

ఈ దావాలో పరిహారం నిమిత్తం నీ మీద దావా చేసి యుండుటవలన స్వతహాగా గాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారా గాని, అట్లే అన్ని ప్రశ్నలకు పుత్తరము చెప్పగూడిన కూడా వచ్చే ఏదో ఒక మనిషి ద్వారా గాని సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పగలందులకు 2022 సం. డిసెంబర్ నెల 19 తేదీన 10.30 గంటలకు యీ కోర్టులో హాజరగుటకున్న మరియు ఈ సమనుతో పంపిన ప్లెయింటు కాపి ననుసరించి ఆ రోజున మీరు ఈ దావాలో సంజాయిషీ చెప్పు రిటెస్ స్టేటుమెంట్ ఈ సమను ముట్టిన 30 రోజులలోగా దాఖలు చేయుటకున్న, మరియు ఆరోజున మీరు ఆధారపడనటువంటిన్ని, మీ ఆధీనములో నున్నటువంటిన్ని మీ ప్రతివాదమునకు గానీ, మినహాయింపు వాదనకు గాని Counter Claim గాని, అవసరమైన సమస్త దస్తావేజులు దాఖలు చేయుటకున్నూ, మరియు మీ ఆధీనములో నున్నను, లేకున్నను మీరు మీ ప్రతివాదన మినహాయింపు Counter Claimలకు ఆధారపడు సమస్త దస్తావేజుల జాబితాలో మీ రిటెన్ స్టేట్మెంటుకు అనుబంధముగా, చేర్చుటకు ఆదేశించటమైనది. పై చెప్పబడ్డ దినమందు నీవు హాజరుగాకుండా తప్పిపోయే యెడల నీ పరోక్షమందు ఆ వాజ్యమును విమర్శ చేసి తీర్మానించటమగునని మీరు తెలుసుకోవలసినది.

//By Order of Court//
సి.వెంకటరమణ రెడ్డి, B.Com, B.L.,
న్యాయవాది, పీలేరు.

IN THE COURT OF THE 5thADDITIONAL DISTRICT JUDGE: TIRUPATI

A.S.No.142 of 2017
G.V.Sreenatha Reddy ...Appellant
V/s
Gurram Chandra Sekhar Reddy @ G.P.Chandra Sekhar Reddy @ G.V.Chandra Sekhar Reddy and others ..Respondents

APPEAL NOTICES TO RESPONDENT No.16

R16) Eragamreddy Annapurnamma, W/o E.Chandrasekhar Reddy, R/a Thambireddigaripalli village, H/o Yellamanda, Yerravaripalem Mandal, Tirupati District.

Please Take notice that an appeal from the decree of 1st Additional Junior Civil Judge Court, Tirupati in O.S.No.708 of 2010 dated 18.08.2017 and it is posted to 20.12.2022 for you appearance before the above said Court. If you have got any objection, you may appear before above Court on **20.12.2022 at 10-30 A.M** either in person or through an Advocate and file your objections. If you fail to do so, the matter will be decided ex parte.

Appeal Suit is posted to 20.12.2022

By order
B.UDAYA KUMAR
ADVOCATE, Flat No.102 & 103, V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

IN THE COURT OF THE 5thADDITIONAL DISTRICT JUDGE: TIRUPATI

I.A.No. 312/2022, O.S.No. 154/2018
G.Krishna Murthy ...Petitioner
V/s
P.Bhupal Naidu and others ..Respondents

I.A. NOTICE TO RESPONDENT No.6

R6) Dr.B.Kranthi Hass, W/o Dr.B.Nagaraju, R/a Boons Residency, K.B.Layout, Tirupati, Tirupati District

Please take notice that the petitioner/plaintiff filed the above petition in the Honourable Court and it is posted to 30.12.2022 for you appearance before the above said Court. If you have got any objection, you may appear before above Court on **30.12.2022 at 10-30 A.M** either in person or through an Advocate and file your objections. If you fail to do so, the matter will be decided ex parte.

Appeal Suit is posted to 30.12.2022

By order
B.UDAYA KUMAR
ADVOCATE, Flat No.102 & 103, V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

IN THE COURT OF THE 5thADDITIONAL DISTRICT JUDGE: TIRUPATI

I.A.No. 312/2022, I.A.No. 82/2022, O.S.No. 154/2018
G.Krishna Murthy ...Petitioner
V/s
P.Bhupal Naidu and others ..Respondents

I.A. NOTICE TO RESPONDENT No.6

R6) Dr.B.Kranthi Hass, W/o Dr.B.Nagaraju, R/a Boons Residency, K.B.Layout, Tirupati, Tirupati District

Please take notice that the petitioner/plaintiff filed the above petition in the Honourable Court and it is posted to 30.12.2022 for you appearance before the above said Court. If you have got any objection, you may appear before above Court on **30.12.2022 at 10-30 A.M** either in person or through an Advocate and file your objections. If you fail to do so, the matter will be decided ex parte.

Appeal Suit is posted to 30.12.2022

By order
B.UDAYA KUMAR
ADVOCATE, Flat No.102 & 103, V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

IN THE COURT OF THE 5thADDITIONAL DISTRICT JUDGE: TIRUPATI

A.S.No.141 of 2017
G.V.Sreenatha Reddy ...Appellant
V/s
Gurram Chandra Sekhar Reddy @ G.P.Chandra Sekhar Reddy @ G.V.Chandra Sekhar Reddy and others ..Respondents

APPEAL NOTICES TO RESPONDENT No.10

R10) Eragamreddy Annapurnamma, W/o E.Chandrasekhar Reddy, R/a Thambireddigaripalli village, H/o Yellamanda, Yerravaripalem Mandal, Tirupati District.

Please Take notice that an appeal from the decree of 1st Additional Junior Civil Judge Court, Tirupati in O.S.No.1148 of 2005dated 18.08.2017 and it is posted to 20.12.2022 for you appearance before the above said Court. If you have got any objection, you may appear before above Court on **20.12.2022 at 10-30 A.M** either in person or through an Advocate and file your objections. If you fail to do so, the matter will be decided ex parte.

Appeal Suit is posted to 20.12.2022

By order
B.UDAYA KUMAR
ADVOCATE, Flat No.102 & 103, V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE AT PUTTUR.

O.S. No. 124/2022.

BETWEEN :-
M.P. Govindhaswamy ... PLAINTIFF
AND :-
1. K. Prabhakar
2. K. Thirumalamba ... DEFENDANTS

NOTICE TO DEFENDANT NO 1 AND 2:-

1. Prabhakar S/o. Somasundaram, Hindu, aged about 40 years, Business,
2. K. Thirumalamba W/o K. Prabhakar, Hindu, aged about 37 years. Employee.

Both are residing at D. No. 14-44, Shop street, Puttur town and Mandal, Tirupati district, A.P ... Defendant No. 1 and 2

Please take notice that, the above case was filed by the plaintiff against you for recovery of amount in the above court and same is posted on: 04.01.2023. Hence you are here by directed to attend before the above court at about 10-30 A.M. either by person or through Advocate. Otherwise the above case will be decided an exparty.

Hg. date: 04/01/2023

Sri. G. RAJA REDDY, B.Com., LL.B.
Advocate, Puttur.